తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
4 మార్చి 2026
పేజీలు - 8



# ఘనంగా హోలీ పండగ

బెల్లంపల్లి, మార్చ్ 3, (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి, కాసిపేట, తాండూర్, బిమిని, నెన్నెల కన్నెపల్లి, వేమనపల్లి మండలాల్లో మంగళవారం హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకున్నారు. కాముని పౌర్ణమి సందర్బంగా జరిగే హోలీ పండగ మంచి చెడుకు మధ్య జరిగిన యుద్ధంలో మంచి విజయం సాధించిన సందర్బంగా రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. మహిళలు, యువత, చిన్నారులు హోలీ వేడుకల్లో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

మరిన్ని హెూలీ వార్తలు లోపలి పేజీల్లో..



# నేడు జైలు నుంచి బాల్క సుమన్ విడుదల

- ర్యాలీ కోసం బిఆర్ఎస్ నేతల సన్నాహాలు

మంచిర్యాల, మార్చి 3 (జనంసాక్షి) : క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా కేసులతో జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, బీఆర్ఎస్ నాయకులు బుధవారం విడుదల కానున్నారు.

వార్త మెయిన్ 3లో

# ఎన్నికల కోడ్ ముగిసినా... 'ఇందిరమ్మ'కు విముక్తి లేదా?

వార్త మెయిన్ 7లో



# ఫేస్ ఫొటో క్యాప్చర్ తిప్పలు

- పని వేళల్లో నిరీక్షించి నీరసిస్తున్న ఉపాధి హామీ కూలీలు
- ఆన్‌లైన్ అంతరాయంతో ఫేస్ ఫొటో క్యాప్చర్ కాకపోవడంతో కూలీల ఆగ్రహం
- ఉపాధిహామీ గ్రామస్థాయి ఉద్యోగులకు తప్పని తిప్పలు
- కొత్త ఫోటో క్యాప్చర్ పై గ్రామస్థాయి ఉద్యోగులకు కనీసం ట్రైనింగ్ ఇవ్వని జిల్లా అధికారులు

వార్త మెయిన్ 3లో

# రైతులకు అందని బోనస్ డబ్బులు

- రైతు ఎదురుచూపులు
- మారిన ఐఎఫ్ఎస్ఈ కోడ్
- ఇబ్బందుల్లో రైతులు

కాటారం, మార్చి 3 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన రైతులకు ఇప్పటివరకు బోనస్ అందలేదు. రైతులు పండించిన పంటలను మధ్య దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరధాన్యాన్ని ఖరీఫ్, రబి సీజన్లో కొనుగోలు చేస్తుంది.

వార్త మెయిన్ 7లో





# మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలి

## ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి డిమాండ్



**భీమదేవరపల్లి:మార్చి 03(జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒక సీటును మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి మాట్ల వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నుంచి ఎన్నిక కాబోయే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా మాదిగలకు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.మాదిగలకు సముచితమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని వెంకటస్వామి పేర్కొన్నారు.అట్టడుగు వర్గాలకు పెద్దపీట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో అణగారిన వర్గాలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని రాజకీయంగా ఉన్నత అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్ఎల్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధూకర్ మాట్లాడుతూ,రాష్ట్ర అభివృద్ధిలో మాదిగల పాత్ర కీలకమని వారికి రాజ్యసభలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సమానత్వానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని నిరూపించుకోవాలని అన్నారు.ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నాయకులుఅనుబంధ సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తపాల శాఖ ద్వారా మీ ఇంటి వద్దకే సీతారాముని తలంబ్రాలు



**కాటారం మార్చ్ 3 (జనం సాక్షి):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధి లోని సయ్యద్ అజారుద్దీన్ ఉన్నతాధికారి తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని పోస్టాఫీసులు "భద్రాద్రి శ్రీ సీతా రామచంద్ర కళ్యాణ తలంబ్రాలు"ను భక్తుల గృహద్వారాల వద్దకు అందజేయను న్నాయి .తెలంగాణ పోస్టల్ సర్కిల్, శ్రీ రామ నవమి సందర్భంగా భద్రాద్రిలో నిర్వహించే శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణోత్సవంలోని పవిత్ర "తలంబ్రాలు" మరియు ప్రసాదాన్ని రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తుల ఇళ్లకు నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవను అందిస్తోంది.గత సంవత్సరాల మాదిరిగానే, భక్తులు భద్రాద్రికి ప్రయాణించాల్సిన అవసరం లేకుండా పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ ఎండోమెంట్స్ శాఖ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది. రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులు క్రింది సేవలను పొందవచ్చు.సేవ పేరు ప్రసాద వివరాలు సేవా రుసుముఅంత్రాలయ అర్చన కళ్యాణ తలంబ్రాలుభద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ 1 ముత్యం,కుంకుమ, మిశ్రీ మరియు కాజు గింజలు కలిగి ఉంటుంది.రూ. 450/-ముత్యాల తలంబ్రాలుభద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ 1 ముత్యం కలిగి ఉంటుంది.రూ. 151/-భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని పొందవచ్చు. శ్రీ సీతా రామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తుల గృహద్వారాలకు పంపిణీ చేయబడతాయి. 27 మార్చి 2026న భద్రాద్రిలో నిర్వహించనున్న శ్రీ రామ నవమి మహోత్సవాలకు హాజరుకాలేని భక్తులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అవకాశాన్ని వినియోగించుకోవాలని తపాలా అధికారులు తెలియజేస్తున్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షునిగా.. దత్రపు నరేష్



**బచ్చన్నపేట మార్చి 3 ( జనం సాక్షి):** మండలంలోని పోచన్నపేట గ్రామంలో బాబు జగ్జీవన్ రావు కాలనీలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా దత్రపు నరేష్, ఉపాధ్యక్షులుగా గొర్రె దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి సురేష్, కార్యదర్శిగా గడ్డం అచ్చయ్య కోశాధికారిగా జంధ్యాల ప్రవీణ్ కుమార్ ,గౌరవ సలహాదారుగా కందుల గోపి, నల్ల శ్రీకాంత్, ఇంజ మనోహర్ ప్రత్యేక సలహాదారుగా శ్రీపతి ప్రశాంత్, దత్రపు దేవయ్య. నల్ల శ్రావణ్ కుమార్, ఇంజమల్లేష్. శ్రీపతి చిరంజీవి లను ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ ఏర్పాటుకు కుల పెద్దలు జంధ్యాల ఉమేష్ చంద్ర, గొర్రె చంద్రయ్య, దత్రపులాజర్, నల్ల నరసయ్య, శ్రీపతి యాదగిరి, ఇంజపరశురాములు, నల్ల మహేందర్. శ్రీపతి నరేష్, గొర్రె రాములు, శ్రీపతి మల్లయ్య, జంధ్యాల వెంకటయ్య మరియు కులస్తులు పాల్గొన్నారు. అనంతరం దత్రపు నరేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం అందరు పనిచేయాలని ఆయన చేసిన సేవలను కొనియాడారు

# వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా హోలీ సంబరాలు



**వరంగల్ బ్యూరో, మార్చి 03 (జనం సాక్షి)**హోలీ పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బ్యాండ్ వాయిద్యాల మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది కమిషనర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు,రంగులతో ముంచెత్తారు. అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పరస్పరం ఒకరికి ఒకరు రంగులు జల్లుకుంటూ పోలీస్ కమిషనర్ దంపతులతో పాటు అధికారులు, సిబ్బంది తీన్మార్, నాగిన్ డాన్స్ స్టెప్పులతో నృత్యాలు చేస్తూ సాంప్రదాయ పద్ధతిలో ,ఆనందోత్సాహాల నడుమ హోలీ పండుగ వేడుకలను జరుపుకుంటూ అధికారులు, సిబ్బందికి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోలీ పండుగ సౌహార్దం, సోదరభావం మరియు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సంతోషాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డీసీపీ సురేష్ కుమార్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీ లు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, ఆర్. ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పలువురు పోలీస్ పాల్గొన్నారు.

## దమ్మన్నపేటలో సీర బోయిన నర్సయ్య భౌతికదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



**వర్ధన్నపేట, మార్చి 03:( జనం సాక్షి).** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరబోయిన రాజు తండ్రి సిరబోయిన నర్సయ్య మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మంగళవారం దమ్మన్నపేటలోని రాజు నివాసాన్ని సందర్శించారు. నర్సయ్య భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎద్దు సత్యం (కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు),అబిడి రాజ్ రెడ్డి (బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు), నరుకుడు వెంకటయ్య (ఏఎంసీ చైర్మన్), పోశాల వెంకన్న గౌడ్ (జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు), గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య, మార్కెట్ డైరెక్టర్ అల్లా చిన్న కొమురయ్య, మండల పార్టీ సీనియర్ నాయకులు మరుపట్ల సాయికుమార్, అబిడి సోమిరెడ్డి, మెరుగు రమేష్, లింగా రాజు, మెరుగు రాజాలు, దుబ్బ యాకయ్య, రంజిత్, దుబ్బ ఎల్లయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎజెండా లో ఒకవర్గానికే అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు...బిజెపి నేత రావుల రాంనాథ్



**నిర్మల్ రురల్,మార్చ్03,(జనంసాక్షి)** మున్సిపల్ ఎన్నికల అనంతరం హుటాహుటిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఒక వర్గానికే అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. రానున్న రంజాన్ వేడుకలకు వాటి బిల్లుల చెల్లింపు కోసమే ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు కనిపిస్తుందని అన్నారు. గతంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి తో నిర్మల్ మున్సిపల్ అభివృద్ధికై 50 కోట్లు నిధులు కేటాయించాలని కోరగా 15 కోట్లు మంజూరైన సంగతి తెలిసిందే, ఈ పనులను అధికారులతో సమీక్షించి 42 వార్డులలో అక్కడి అవసరాలను బట్టి నిధులు కేటాయిస్తే, టెండర్లు సైతం పూర్తయితే, మొన్నటి అత్యవసర సమావేశంలో ఈ టెండర్లు రద్దు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని. ఈ విషయమై నిన్న కలెక్టర్ కు స్థానిక మున్సిపల్ చైర్మన్ పై ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. నిర్మల్ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే త్రాగునీటి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 62.50 కోట్లు, మురికి నీటి శుద్ధి కోసం 42 కోట్లతో ౹ాఖ ప్లాంట్ల మంజూరుకు కృషి చేశారని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంజి రాజు, కమ్మం సురేందర్, సాదాం అరవింద్, వొడిసెల అర్జున్, నరేష్, సాత్విక్, సూరజ్, విఠల్, శశాంక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సంబరాలు



**నల్లబెల్లి, మార్చ్ 03 (జనంసాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాలను మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలు చేసుకున్నారు. నారక్కపేట, రుద్రగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు, యువ నాయకులు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలలో నాయకులు మంద రాజిరెడ్డి, గందె శ్రీనివాస గుప్తా, మామిండ్ల రాజిరెడ్డి, అజ్మీర తిరుపతి, యువ నాయకులు సూరబోయిన రాంబాబు, ముత్నేని చంద్రశేఖర్, మొట్టె గణేష్, పెరుమాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో రంగుల హోళీ

**సారంగాపూర్, మార్చి ,3(జనం సాక్షి)**యువ చైతన్య యూత్ సభ్యులు ఆధ్వర్యంలో హోళి పండుగను పురస్కరించుకొని కొట్ల బి గ్రామాల్లో ఆనందంగా హోలీ పండగను చైతన్య యూత్ సభ్యులు, ప్రవీణ్, చింటూ, సుమన్, బందెన్న, పెద్దింటి ముత్యం తదితరులు మరియు గంగపుత్ర యూత్ సభ్యులు అరిగెల పోశెట్టి, బట్టు సాగర్, దొడ్డన, ప్రెసిడెంట్ భోజన్న, మంచాల సాయికృష్ణ సంస్కృతిని గుర్తుచేస్తూ ఆనందంగా జరుపుకున్నారు.



# వన్యప్రాణుల రక్షణ మనందరి బాధ్యత

## కొత్తగూడ ఎఫ్ఆర్ఓ వజహత్





**కొత్తగూడ మార్చి 3 జనంసాక్షి:**వన్యప్రాణులను కాపాడితేనే ప్రకృతి సమతుల్యంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ వన్యప్రా ణుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కొత్తగూడ రేంజ్ అటవీ శాఖ అధికారి వజహాత్ పిలుపునిచ్చారు. 'ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం' సందర్భంగా కొత్తగూడ రేంజ్ పరిధిలోని కార్లాయి, బత్తులపల్లి సెక్షన్ అధికారుల ఆధ్వర్యంలో పోలారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదే విధంగా పోగుళ్ళ పల్లి ఏకలవ్య పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.?విద్యార్థులకు వివిధ పోటీలు ఈ సందర్భంగా విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అడవుల ప్రాముఖ్యతను, వన్యప్రాణుల మనుగడ ఆవశ్యకతను విద్యార్థులు తమ ప్రసంగాలు చిత్రాల ద్వారా అద్భుతంగా వివరించారు.అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ..?ప్రకృతి సమతుల్యత అడవులు, వన్యప్రాణులు ప్రకృతికి రెండు కళ్ల వంటివని, అవి లేకపోతే మానవ మనుగడ కష్టమని తెలిపారు.?వన్యప్రాణుల సంరక్షణ కేవలం అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి విధి అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణంపై ప్రేమ, బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతోనే పాఠశాలల్లో ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో కార్లాయి, బత్తులపల్లి సెక్షన్ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చైతన్య, సెక్షన్ ఆఫీసర్ పద్మారావు, పోగళ్ళ పల్లి సెక్షన్ ఆఫీసర్ రాజేష్ , బీట్ ఆఫీసర్లు , అటవీ శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా హోలీ వేడుకలు



**పాలకుర్తి, మార్చి 03(జనంసాక్షి)** మండలంలో కుల, మతాలకు అతీతంగా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళ వారం పాలకుర్తిలో జర్నలిస్టులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు. వ్యాపారస్తులు. చిన్నారులు. సబ్బండ వర్గాల ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. వీధులు, గ్రామాల్లో ఉల్లాసంగా యువత నృత్యాలు చేశారు.వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకొని వీధుల్లోకి వచ్చారు. కుర్ర కారు హుశారుగా చల్లుకున్నారు. జీవితాల్లో అనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రసాయన రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో పలువురు హోలీ సంబరాలను వైభవంగా జరుపుకున్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**మరిపెడ మార్చి 3(జనంసాక్షి)**మరిపెడ మండల ప్రజలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై వీరభద్రరావు యాదవ్ హోలీ శు భాకాంక్షలు తెలిపారు.మంగళవారం సరదాగా హోలీ పండుగ సందర్భంగా పాత్రికేయ మిత్రులు తో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐ లు మాట్లాడుతూ హోలీ స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పర్వదినమని పేర్కొన్నారు.ప్రజలు పండుగను శాంతియుతంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సమాజంపై గౌరవం భద్రత మరింత బలపడాలని ఆకాంక్షించారు. పండుగ వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు బోడ నాగేందర్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి రేఖ అశోక్ యాదవ్, ఉపాధ్యక్షుడు తపట్ల సురేష్ , చింత వెంకన్న, ప్రవీణ్, కోశాధికారి డాక్టర్ రాజు,సీనియర్ పాత్రికేయులు సిలువేరు ఉపేందర్ , దోమల శ్రీను,తిరుమల రావు, బోడ శ్రీను, మూడు విజయకుమార్, రమేష్, లింగస్వామి, సోమన్న, పోస్ట్ వెంకన్న, ఉమేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.



## పెద్దవంగరలో ఘనంగా హోలీ సంబరాలు

### సంబరాల్లో పాల్గొన్న ఉప సర్పంచ్ అనపురం వినోద్ గౌడ్



**పెద్దవంగర మర్చి 03(జనం సాక్షి )**హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని తాకాయి. మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగులు నిండాలని ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య చిన్నాపెద్దా తేడా లేకుండా పాల్గొన్నారు ఈ సంబరాల్లో ఉపసర్పంచ్ అనపురం వినోద్ పెద్దవంగర లోని శ్రీ శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్, మిత్రమ ండలి ఆధ్వర్యంలో యూత్ సభ్యులతో కలిసి హోలీ ఆడారు.ఈ సందర్భ ంగా ఉపసర్పంచ్ వినోద్ మాట్లాడుతూ మన్మధుని పరాకాష్టకు పరమ శివుడు ఆగ్రహరూపం దాల్చిన సందర్భంగా కాముడిని దహనం చేసిన రోజుగా కామదహనం జరుపుకుంటారన్నారు. కావున ప్రజల తరఫున ప్రజలందరికి అంతా మంచి జరగాలని ఆ పరమశివుని వేడుకుంటున్నాం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## సాంప్రదాయ రంగులతో హోలీ సంబరాలు



**గంగారం మార్చి 3 (జనం సాక్షి)**గంగారం మండలం పెద్ద ఎల్లా పురం గ్రామంలోహోలీ రంగులతో యువత ఆడుతూ, స్నేహి తులతో సరదాగా గడిపారు. వారు హోలీ పండుగ సందర్భంగా, సాంప్ర దాయ రంగులు, ఉపయోగించారు. సాంప్ర దాయ పాటలు, సాంప్ర దాయ నృత్యాలు చేస్తూ, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు .హోలీ పండుగ సందర్భంగా, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని, స్నేహితులతో సరదాగా గడిపారు, కొత్త అనుభవాలు పొందారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**ఆత్మకూరు, మార్చి 3 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. యువత, మహిళలు, చిన్నారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకొని హోలీ సంబరాలు చేసుకున్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలో 5వ వార్డు మెంబర్ తనుగుల సునీత ఆధ్వర్యంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ వేడుకలు నిర్వహించారు. రంగులు చల్లుకొని ఆనం దంగా గడిపారు.. ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## ఉత్సాహంగా హోలీ సంబరాలు



**మంగపేట మార్చి 03 (జనంసాక్షి)** మండలంలోని యువతి యువకులు ఉత్సాహంగా హోలీ సంబరాలను జరుపుకున్నారు. మంగళవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉద యాన్నే చిన్నపిల్లలను మొదలుకొని వృద్ధుల వరకు హోలీ వేడుకల్లో ఉత్సాహంగా రంగులను చల్లుకుంటూ కేరింతలతో నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా హోలీ నీ ఆడకూడదు అని ప్రచారంలో ఉన్న అటువంటి వాటిని లెక్కచేయకుండా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. మండలంలోని వివిధ గ్రామాల్లో కొందమంది చిన్నారులు రోడ్డు మార్గం మధ్యలో వాహనాలు నిలిపి మామూళ్లు వసూలు చేశారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



**వరంగల్ ఎంజీఎం, మార్చి 3(జనంసాక్షి):**టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ప్రాంగణంలో రకరకాల రంగులు పూచుకుంటూ చల్లుకోవడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారనీ, ఉద్యోగులు,ప్రజలు సుఖ సంతోషాలతోఅందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు రజనీకాంత్,సిటీ కార్యదర్శి మధుచంద్ర జిల్లా నాయకులు గణేష్ ,వెటర్నరీ ఫోరం జిల్లా అధ్యక్షులు రమేష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల ఫోరం జిల్లా కార్యదర్శి జోసెఫ్, జిల్లా ప్రచార కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, యాకుబి పాషా జిల్లా సంయుక్త కార్యదర్శి చిరంజీవి ,వెంకటయ్య, కవి కుమార్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ద

## ఆలయాలు మూసివేత



**మంగపేట మార్చి 03(జనం సాక్షి)**చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని అన్ని ఆలయాలను మూసివేశారు. మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 8.30 గంటల సమయంలో ద్వారా బంధనం చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రేవెల్లి మహేష్ తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి, చెరుపల్లి శ్రీ కోదండ రామాలయం, రాజుపేట శ్రీ నాగులమ్మ, శ్రీ కొండ లింగేశ్వర స్వామి ఆలయాలలో ఆయా ఆలయ పూజారులు ఆలయాలను మూసి వేశారు. మూసివేసిన ఆలయాలను తిరిగి మరల బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఆలయ సంప్రోక్షణ చేసి అనంతరం భక్తులకు దర్శనాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా హోలీ సంబరాలు



**మల్హార్,మార్చి 03 (జనంసాక్షి)** మండలంలో మంగళవారం హోలీ పండుగ సంబరాలను ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, యువత రంగుల పండుగ హోలీని ఘనంగా జరుపుకు న్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో యువత పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో జరుపుకొని స్నేహితులు బంధువులు పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితల రాజయ్య,మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి,ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, పెద్ద తూండ్ల సర్పంచ్ బండారి నర్సింగం, మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి కుటుంబాల్లో ఆనందోత్సహాలు నింపాలని ఆకాంక్షించారు.

# చెడుపై మంచికి జయం..భారతీయ సంస్కృతికి సజీవ ప్రతిబింబం హోలీ

## అంగన్వాడీ టీచర్ ఎల్దండి వెన్నెల



**మొగుళ్ళపల్లి మార్చి 3 (జనంసాక్షి):** భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావని, అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయని అంగన్వాడీ టీచర్ ఎల్దండి వెన్నెల అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం అంగన్వాడీ టీచర్లు పిల్లలతో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని 4వ అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన హోలీ వేడుకలను ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ ఎల్దండి వెన్నెల మాట్లాడారు. హిందువులు జరుపుకునే మహోన్నత పండుగల్లో ాహోళ్లీ ఒకటని, శిశిర ఋతువుకు వీడ్కోలు పలుకుతూ.. వసంతాన్ని ఆహ్వానించే ఈ రంగుల పండుగ, భారతీయ జీవన శైలిలో ఆనందం, ఐక్యత, భక్తి అనే విలువలను సమగ్రంగా ప్రతిబింబిస్తుందన్నారు. హోలీ పండుగకు ఆధారం ప్రహ్లాద-హిరణ్యకశిపుడు-హోలిక పురాణ గాథ అని తెలిపారు. అహంకారానికి ప్రతీకగా నిలిచిన హిరణ్య కశిపుడి దురహంకారాన్ని, భక్తి, శక్తి ఎలా జయించిందో ఈ కథ తెలియజేస్తుందన్నారు. హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి జయమనే సందేశం తరతరాలకు అందుతోందన్నారు. ఈ గాథ భక్తి పరాక్రమాన్ని మాత్రమే కాకుండా, అధికార దుర్వినియోగం ఎంత శక్తివంతమైనదైనా సత్యం ముందు నిలబడలేదనే నైతిక బోధనను కూడా ఇస్తుందన్నారు. హోలీ అంటే రంగులని, కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉందని, పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోందన్నారు. హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవని, ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించిందని, ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోందన్నారు. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుందన్నారు. రంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుందని, మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుందన్నారు. నాగరీకరణ, వేగవంతమైన జీవన శైలి మధ్య మనిషి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడని, అలాంటి పరిస్థితుల్లో హోలీ ఒక సామాజిక థెరపీలా పనిచేస్తుందన్నారు. ‹హ్యాపీ హోలీ› అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోవడం, చిన్న, చిన్న విభేదాలను మరిచి క్షమాపణలు కోరుకోవడం, ఇవన్నీ మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. అయితే రసాయన రంగుల అధిక వినియోగం, నీటి వృథా, అసభ్య ప్రవర్తన వంటి ప్రతికూల అంశాలు హోలీ అసలైన ఆత్మను దెబ్బతీస్తున్నాయన్నారు. అందుకే సహజ రంగులతో, సుస్థిర విధానాలతో హోలీని జరుపుకోవాలన్నారు. భారతదేశం వైవిధ్యానికి ప్రతీకని, భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ అని, ఇది కేవలం రంగుల సంబరం కాదని, భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనమన్నారు. ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలన్నారు. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దామని, సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదామని, విభేదాలను మరిచి హృదయాలను కలుపుదామని, ఎందుకంటే హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు.. మనసుల కలయిక అని, హోలీ అంటే సంబరం మాత్రమే కాదు-సంస్కృతి సజీవతని, రంగుల పండుగ మన దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడీ టీచర్లు మోటే రజిత, బత్తిని లావణ్య తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ వివేకవర్ధని హైస్కూల్లో

## హోలీ ముందస్తు వేడుకలు

**కేసముద్రం, (జనంసాక్షి):** సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధని హైస్కూల్లో హోలీ పండుగ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పరస్పరం రంగులు పూసుకుంటూ హర్షోత్సాహాలతో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం రంగుల సందడితో కళకళలాడింది.పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ... హోలీ పండుగ ప్రత్యేకతను వివరించారు.ప్రేమ, ఐక్యత,సోదరభావానికి ప్రతీక అయిన హోలీని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే రసాయనిక రంగులను వాడటం వల్ల ఆరోగ్యానికి,పర్యావరణానికి హాని కలగవచ్చని,ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా బానోత్ రామ్ సింగ్



**కేసముద్రం, ఫిబ్రవరి2 (జనంసాక్షి):** మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు)తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోత్ రామ్ సింగ్,ఉపాధ్యక్షుడు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎస్కే మదార్, సహాయ కార్యదర్శి గడ్డం నరసింహ,కోశాధికారి నక్క సురేష్,కార్యవర్గ సభ్యులుగా సావడి దుర్గాప్రసాద్, మూతి రాంబాబు,భూక్యా లింగ్యా, సనప రాంబాబు,నెల్లూరి నాగేశ్వరావు, కందుల కృష్ణ,బియ్యని కాంతారావు లను ఎన్నుకోవడం జరిగింది.

## మిత్రుల ఆర్థిక సాయం



**కేసముద్రం, (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఇటీవల ఫోటోగ్రాఫర్ ఈశ్వర్ గుండెపోటుతో మృతి చెందగా..మృతుని పదవ తరగతి(1985-86) బ్యాచ్ మిత్రులు స్పందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25811 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మిత్రులు ముదిరెడ్డి అశోక్ రెడ్డి,ఒంటల ప్రభాకర్ రెడ్డి,బీరం జనార్దన్ రెడ్డి,సామల నర్సయ్య, తిరుమలయ్య,కర్పూరపు మురళి,వేముల రామ్మూర్తి,నల్లమాస రవి,వంగాల కిషన్ రెడ్డి,ఓలం విద్యాసాగర్,వల్లపు శ్రీనివాస్,పొదిల తిరుపతిరెడ్డి,కాటం నరసింహారెడ్డి0,పిల్లి సారంగపాణి,బీరం సురేందర్ రెడ్డి,బండారి శివశంకర్,లెంకలపల్లి శంకర్ పాల్గొన్నారు.



## హోలీ ఆడిన ఉపాధ్యాయులు

**వరంగల్ ఈస్ట్, మార్చి 03 (జనంసాక్షి):** వరంగల్ నగరంలో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి వీధుల్లో తిరుగుతూ రంగులు చల్లుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. రంగుల హోలీ లాగానే జీవితాలు ఆనందమయం కావాలని కోరుకున్నారు. ప్రధానంగా వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉపాధ్యాయులు గా పని చేస్తున్నటువంటి వారు తమ హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులందరూ కలిసి సాంప్రదాయ రంగులను చల్లుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రంగుల హోలీ అందరి జీవితాల్లో సంతోషాన్ని ఆనందాన్ని ప్రేమను పంచాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### సర్పంచ్ నర్సింగరావు ఆధ్వర్యంలో

## ఘనంగా హోలీ సంబరాలు



**బచ్చన్నపేట (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలో హోలీ సంబరాలు సర్పంచ్ అల్వాల నర్సింగరావు తో కలిసి ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద కలిసి రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. చిన్నారులతో, యువకులు, పెద్దలతో కలిసి పార్టీలకు కుల మతాలకు అతీతంగా హోలీని ఉత్సాహంగా ఆడుతూ, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ, డీజే పాటలతో నృత్యాలు చేస్తూ పండుగను వైభవంగా జరుపుకున్నారు.



## నిర్మల్‌లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**నిర్మల్ బ్యూరో, మార్చి03, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని గాంధీ చౌక్ లో ఘనంగా జరిగిన ఈ వేడుకలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి హోలీ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు హోలీ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో హోలీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సాంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం డిజే చప్పుళ్లతో యువత ఉత్సాహంగా రంగుల్లో తేలిపోయారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాల్లో మునిగిపోయారు. పుర ప్రముఖులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు ఆనందోత్సాహాలతో పాల్గొనడం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగి హోలీ శుభాకాంక్షల నినాదాలతో మార్మోగింది. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.



## భూపాలపల్లిలో అంబరాన్నంటిన హోళీ సంబురాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నా, పెద్ద తారతమ్యం లేకుండా ఎంతో ఉత్సాహంతో హోలీ వేడుకలను జరుపుకున్నారు. జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో హోలీ వేడుకలను ఎంతో సంబురంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొని జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను సురక్షితంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఓరుగల్లులో హోలీ సంబరాలు



- సాంప్రదాయ రంగుల పైనే పెరిగిన మోజు
- ఆనందాలు పంచుకున్న చిన్న పెద్దలు

**వరంగల్ బ్యూరో, (జనంసాక్షి):** వరంగల్ నగరంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్న పెద్ద తేడా అనేది లేకుండా అందరూ కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. మంగళవారం హోలీ పర్వదినం సందర్భంగా వరంగల్ నగరంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధానంగా వరంగల్ నగరంలోని అన్ని వీధులు కాలనీలో పిల్లలు పెద్దలు సాంప్రదాయమైనటువంటి రంగులను పూసుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. కొన్నిచోట్ల పిల్లలు గుంపులు గుంపులుగా వెళ్తూ తమ స్నేహితులను కలుసుకొని రకరకాల రంగులను చేతపట్టుకుని పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలిపిన సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా పెద్దలు కూడా తమ ఆనందాన్ని హోలీ సంబరాల ద్వారా తెలియజేశారు. కొందరు కోడిగుడ్లను నెత్తి మీద



కొట్టుకోవడం కూడా కనిపించింది. అయితే హోలీ పర్వదినాన్ని ఈసారి రెండు రోజులు జరుపుకునే పరిస్థితి ఏర్పడింది. చంద్రగ్రహణం ఉన్నా కూడా ప్రజలు హోలీ వేడుకలను జరుపుకున్నారు. బుధవారం కూడా హోలీ వేడుకలు జరుపుకోనున్నట్లు ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. హోలీ పర్వదినం సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు సంబంధిత పోలీస్ అధికారులు సిబ్బంది ప్రత్యేకమైనటువంటి జాగ్రత్తలను తీసుకున్నారు. కొన్ని చోట్ల డీజేలు పెట్టుకొని నృత్యాలు చేస్తూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. అయితే హోలీ పర్వదినం సందర్భంగా వైన్స్‌లు బార్ల వద్ద సందడి ఏర్పడింది. అదేవిధంగా చికెన్ సెంటర్లు, మటన్ షాప్‌ల వద్ద కూడా రద్దీ కనిపించింది. ఏది ఏమైనా ప్రతి ఏటా వచ్చే హోలీ పండుగను ప్రజలు ఆనందంగా గడుపుతున్నారు.

## ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**ఆసిఫాబాద్, (జనంసాక్షి ):** హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో హ్వలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ , పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. ఈ వేడుకలు స్నేహభావం, ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి, హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగును, ఆనందాన్ని నింపాలి. అని ఆమె అన్నారు. అలాగే, జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒకే కుటుంబ సభ్యుల లాగా ఉండాలని,అన్నారు, నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి పరస్పర ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లు బాలాజీ వర ప్రసాద్, సతీష్,వామన మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్, ఎస్.ఐలు, ఆర్ఎస్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న శ్రీ నాగులమ్మ మహా జాతర

- లక్ష్మీ నర్సాపురం ఆలయంలో కొలువైన నాగులమ్మ....
- నిప్పుల గుండంలో నడుస్తున్న బాడిశ రామకృష్ణ స్వామి
- గద్దెలపై కొలువైన పగిడిద్దరాజు
- ఆధ్యాంతం....ఆధ్యాత్మికం
- నేడు గండోర్రె గుట్ట నుండి అమ్మవారి రాక... ఐదు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు

**మంగపేట, మార్చి 03(జనంసాక్షి):** దూప దీపారాధనలున్న వేద మంత్రాలు లేవు నిత్య పూజలున్న పూజారులు మాత్రం వేద పండితులు కాదు ప్రకృతే ప్రధానాంశంగా నమ్మకమే ఆలంబనగా కొండా కోనలే ఆవాసంగా పరిడవిల్లే ఆ తల్లి కొలువైన ప్రాంతం ఆధ్యాంతం... ఆధ్యాత్మికత తొణికిసలాడుతుంది. కొలిచిన భక్తుల కొంగు బంగారంగా గిరిజనుల ఆరాధ్యదైవంగా మరో గిరిజన నాగోబా గా ప్రసిద్ధికెక్కిన శ్రీ నాగులమ్మ జాతర నేటి నుండి రోజుల్లో ప్రారంభం కాబోతుంది. మార్చి 03 నుంచి 7వ తేది వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా శ్రీ నాగులమ్మ కళ్యాణోత్సవాలు జరుగనున్నాయి. గిరిజనుల కట్టు బొట్లు, వస్త్రాధారణ, వారికి మాత్రమే సొంతమైన కొమ్ములు చరించి చేసే నృత్వ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా ఈ జాతరలో కనిపిస్తూ వైభవంగా శ్రీ నాగులమ్మ కళ్యాణోత్సవాలు జరుగనున్నాయి. గిరిజనుల కట్టు బొట్టు, వస్త్రాధారణ, వారికి మాత్రమే సొంతమై ప్రత్యేక కొమ్ములు ధరించి చేసే నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్తనగా ఈ జాతరలో కనిపిస్తూ




గిరిజనుల జీవన శైలిని ప్రతిబింబిస్తుంది. మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీ నర్సాపురం గ్రామంలో ఈ జాతర జరుగుతున్న నేపథ్యం లో వారం రోజుల ముందు నుండే రాజుపేట పరిసర గిరిజన గ్రామాల్లో వారం రోజుల ముందు నుండే పండుగు వాతావరణం నెలకొంది. నాగులమ్మ చరిత్ర సుమారు ఏడు వంద సంవత్సరాల క్రితం మేడారం అడవుల్లో నివసిస్తున్న ఆదివాసి దొర చందా సాంబమూర్తికి ఇద్దరు భార్యలున్నా సంతాన లేమితో భాధ పడేవాడని ఒక నాడు వారికి మేడారం అడవుల్లో పుట్టపై ఓ చిన్నారి దొరికిందని ఆమెకు సమ్మక్క అని నామకరణం చేసి పెంచుకోసాగారని కొన్నాళ్ళకు సాంబమూర్తి దంప తులకు నాగులమ్మ జన్మించిందని నాగులమ్మ, సమ్మక్కలు కలిసి ఆదివాసీలకు కలిగిన వ్యాధులను చెట్టు పసరుతో నయం చేసేవారని నాగులమ్మ జాతర నిర్వహించే బాడిశ వంశస్తులు నాగులమ్మ ఆలయంలో పూజలు చేసే వడ్డెలు చెప్పుకొచ్చారు. మేడారంను పాలించే పగిడిద్దరాజు నాగులమ్మ సమ్మక్కలను వివాహం





చేసుకున్నాడని. సమ్మక్క పగిడిద్ద రాజులకు జన్మించిన సంతానమే. సారలమ్మ. సంపన్నలని తెలిపారు. పన్నుల విషయంలో పగిడిద్దరాజుకు కాకతీయ రాజులతో జరిగిన యుద్ధంలో పగిడిద్దరాజు, సమ్మక్క, సారలమ్మ, జంపన్నలు వీర మరణం పొందగా నాగులమ్మ మెరుపులా మెరిసి మాయ మైందని బాడిశ వంశంవారు తెలిపారు. సుమారు 60 సంవత్సరాల క్రితం లక్ష్మీ నర్సాపురం గ్రామానికి చెందిన బాడిశ లక్ష్మయ్య బుచ్చమ్మ దంపతులకు సంతానం లేకపోవడంతో ఒకనాడు బుచ్చమ్మకు కలలో నాగులమ్మ చంటి పాప రూపంలో కనిపించి మీకు సంతానం కలుగుతుందని చెప్పి నేను గోండోరె గుట్టలో మనీ రూపంలో ఉన్నానని చెప్పి ప్రతి రెండేళ్లకోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారంలో ఘనంగా జాతర నిర్వహణ చేయాలని చెప్పి మాయమైంది. అనంతరం కలలో చెప్పినట్టుగానే వారికి మగ సంతానంగా రామకృష్ణ జన్మించాడని చెప్పారు. కలలో చంటిపాప చెప్పినట్లుగానే జరగడంతో గండొర్రె గుట్ట వద్ద మణి రూపంలో నాగులమ్మ అమ్మవారు కనిపించడంతో లక్ష్మీ నర్సాపురంలో ఆలయం నిర్మించి ఆనాటి నుంచి ప్రతి రెండేళ్ళకు



ఒకసారి నాగులమ్మ కళ్యాణోత్సవాలు జరుపుతున్నట్లు వారు నేటి నుండి ప్రారంభమవుతున్న శ్రీ నాగులమ్మ కళ్యాణోత్సవాలు 7వ తేది వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలం గాణ, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి వేలాది మంది గిరిజనులు ఈ జాతరకు హాజరై మొక్కులు తీర్చుకోనున్నారు. మంగళవారం నాడు మండె మెలగుటతో నాగులమ్మ జాతర ప్రారంభం అయ్యింది. 4వ తేదిన యెర్రగుట్ట నుండి సదలమ్మ, గండొర్రె గుట్ట నుండి నాగులమ్మ లను లక్ష్మీ నర్సాపురంలోని గద్దెల వద్దకు తీసుకు వస్తారు. 5వ తేదినా వనదేవతకు ఎదుర్కోలు మహోత్సవం చేయడంతో పాటు రాత్రి 11 గంటల 35 నిమిషాలకు నాగులమ్మకు పగిడిద్ద రాజుతో కళ్యాణం జరిపిస్తారు. 6వ తేదిన గద్దెలపై కొలువైన అమ్మవార్లకు మొక్కులు చెల్లించడం 7వ తేదీన అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది. కళ్యాణం అనంతరం బాడిశ రామకృష్ణ స్వామిజి నిప్పుల గుండంలో నడవడం జాతరకు వచ్చిన భక్తులను ఆకటుకుంటుంది. ఆధ్యాంతం గిరిజన సాం ప్రదాయాల నడుమ జరిగే ఈ జాతరకు భక్తులు వేలాదిగా తరలివస్తారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయం వద్ద చలువ పందిల్లు, తాగు నీరు క్యాలైన్లు వంటి సదుపాయాలను ఆలయ ధర్మకర్తలు ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# జనంతో జనార్ధన్

## ఒక స్ఫూర్తిదాయక ప్రస్థానం



- వ్యవసాయంతో యువతకు ఉపాధి ఉద్యోగం
- జనం సాక్షితో కర్షకుడు కర్ర జనార్ధన్ రెడ్డి

**కొత్తగూడ, మార్చి 3 (జనంసాక్షి) : కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగానే కాకుండా, ఒక లాభదాయకమైన ఉద్యోగంగా మార్చిన కర్ర జనార్ధన్ రెడ్డి కృషి నిజంగా అభినందనీయం. గ్రామీణ యువత పట్టణాలకు వలస వెళ్లకుండా, సొంత ఊర్లోనే గౌరవప్రదమైన ఉపాధి పొందేలా ఆయన చేసిన ప్రయోగం "ఆడ మగ" విత్తన ఉత్పత్తి ఒక విప్లవంగా మారింది.**



జనార్ధన్ రెడ్డి ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలం కోనాపురం గ్రామంలో నివసిస్తూ, ఇక్కడి రైతుల కష్టాలను కళ్లారా చూశారు. వర్షాధార పంటలపైనే ఆధారపడి, ఆర్థికంగా వెనుకబడిన రైతుల స్థితిగతులను మార్చాలనే తపన ఆయనలో చిన్నప్పటి నుండే ఉండేది.



### వ్యవసాయంలో పాత్ర

'ఆడ మగ" వరి విత్తన విప్లవం సాంప్రదాయ పంటల కంటే విత్తన ఉత్పత్తిలో లాభాలు ఎక్కువని గుర్తించిన ఆయన,రైతులకు భరోసా ధైర్యాన్ని కల్పిస్తూ 2003లో కేవలం 10 ఎకరాలతో ఈ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. 2012లో రైతులకు నమ్మకాన్ని కలిపించి నేటికి గ్రామం లో 16 వందలకు చేరుకొని మండల వ్యాప్తంగా సుమారుగా 3 వేల ఎకరాలకు చేరుకుంది. రబీ (యాసింగి) సీజన్‌లో "ఆడ మగ" వరి విత్తన పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ విత్తనం ఎకరాకు 10 నుండి 12 క్వింటా వరకు ధాన్యం పండే అవకాశం ఉంది.

### రైతులకు ఆదాయం

గతంలో క్వీం టాకు రూ. 6 వేలు ఉన్న ధరను, నేడు రూ. 20 వేలకు వరకు తీసుకెళ్లడంలో ఆయన కృషి ఉంది. తద్వారా రైతులు లక్షల్లో ఆదాయం గడిస్తున్నారు. కోనా పురంలో మొదలైన ఈ సాగు, నేడు వేల ఎకరాలకు విస్తరించి, ఉమ్మడి కొత్తగూడ మండల రైతుల తలరాతను మార్చేసింది.

### యువతకు ఏజెన్సీలో ఉపాధి - ఉద్యోగాల సృష్టికర్త కర్ర జనార్దన్ రెడ్డి

?చదువుకున్న యువత హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లకుండా, వారికోసం కొత్త ఉపాధి మార్గాలను సృష్టించారు.

### వ్యవసాయంతో ఉద్యోగం ఎలా సాధ్యం..?

**జనార్దన్ రెడ్డి:** 50 ఎకరాలకు ఫీల్డ్ అధికారి, 250 ఎకరాలకు సూపర్వైజర్ ను నియమిస్తూ సుమారు 100 మంది యువతను సీడ్ ఏజెంట్లుగా,సూపర్‌వైజర్లుగా వివిధ విత్తన కంపెనీలలో పని చేస్తున్నారు. సొంత గ్రామంలోనే ఉంటూ నెలకు రూ. 18,000 నుండి రూ. 25,000 అదనంగా మరో 5 వేల వరకు సంపాదించే స్థాయికి యువత చేరుకున్నారు.?కార్పొరేట్ అనుసంధానం తో వివిధ విత్తన కంపెనీలను ఈ ప్రాంతానికి రప్పించి,యువతకు ఆ కంపెనీల్లో హోదాలు కల్పించడం జరిగింది. వ్యక్తిగత భీమా సౌకర్యం కంపెనీ కల్పిస్తుంది. బిజెపి ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పనిని నిర్లక్ష్యం చేసింది. ఆ లోటును పుడుస్తూ రైతు కూలీలకు వేసవికాలంలో మరింత ఉపాధి, బీమా సౌకర్యం కలిపించడం జరుగుతుంది.

**జనంసాక్షి:వ్యాపారం సేవా రంగం ఎలా...?**

**జనార్దన్ రెడ్డి:** వ్యవసాయాన్ని ఒక వ్యాపార దృక్పథంతో చూస్తూనే, దానికి సేవా గుణాన్ని జోడించా...లాభం కేవలం ఒకరికే కాకుండా, మొత్తం సమాజానికి పంచాలనేది నా సిద్ధాంతం. రైతులకు మేలుకొలుపు నేర్పి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే అసలైన వ్యాపార విజయం.

**జనంసాక్షి:** రాజకీయ నేపథ్యం...మంత్రి సీతక్క దృష్టిలో మంచి గుర్తింపు... సీతక్క స్ఫూర్తితో ముందుకు వెళ్తారా...?

**జనార్దన్ రెడ్డి:** ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నుండి 2003 లో రాజకీయాల్లోకి అడుగుపెట్టాను వార్డు మెంబర్ నుండి మంత్రి సీతక్క గుర్తింపుతో మండల ఉమ్మడి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షలుగా నియామకం. రాజకీయాల్లో ఉన్నా, వ్యవసాయంపై మక్కువ తగ్గకుండా రెండింటినీ సమన్వయం చేయడం జరుగుతుంది. మంత్రి సీతక్క స్ఫూర్తితో మరింత ముందుకెళ్లి సమాజానికి సేవ చేయాలని ఉంది.

**జనంసాక్షి:** నేటి యువతపై మీ అభిప్రాయం...

**జనార్దన్ రెడ్డి :** యువతకు పెద్దపీట రాజకీయాల్లో కూడా యువత చురుగ్గా పాల్గొనాలని, వారు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ప్రోత్సహించడం జరుగుతుంది.

**జనంసాక్షి:** మీ విజయ సూత్రం....

**జనార్దన్ రెడ్డి:** 'వ్యవసాయమే ఒక గౌరవప్రదమైన ఉద్యోగం" "సొంత ఊర్లో, సొంత కాళ్లపై నిలబడటమే అసలైన గర్వం.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**చిట్యాల, మర్చి 03(జనం సాక్షి ):** మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల చెందిన మృతుల కుటుంబాలను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్తనారాయణరావు పరామర్శించారు. మండలంలోని నవాబుపేట, ముచినిపర్తి గ్రామాలకు చెందిన కసిరెడ్డీ రమ, దుగ్యాల స్వప్న, గుండపురెడ్డి నరసింహారావు లు మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మృతుల కుటుంబాలను పరామర్శించి, చిత్రపటాలకునివాళులర్పించారు. అనంతరం దుగ్యాల స్వప్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట గ్రామ సర్పంచ్ పర్లపల్లి రవి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, నాయకులు సర్వ శరత్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



గూడూరులో హోలీ సంబరాలు



గూడూరులో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



రామకృష్ణాపూర్‌లో హెూలీ సంబరాలు

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**బెల్లంపల్లి, మార్చ్ 3, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం 14వ వార్డు కౌన్సిలర్ అసాది మధు మంగళవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.

## వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయం...

### డిప్యూటీ రేంజర్ కోటేశ్వరరావు



**మంగపేట మార్చి 03 (జనంసాక్షి) :** అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయంగా తమ విధులను నిర్వహిస్తున్నట్లు మండల డిప్యూటీ రేంజర్ కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా మంగపేట మండల కేంద్రం నుండి కమలాపురం వరకు బైక్ ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు, సిబ్బందిలతో కలిసి మల్లూరు అటవీ ప్రాంతంలో నడక నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.